AP 4PG 18 06 2025 WEDNESDAY qxp_Layout 1 18-06-2025 05:55 AM Page 2



## పిచ్చికుక్క స్వైర విహారం



యాడికి, జూన్ 17 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని పలు కాలనీల్లో మంగళవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది ఒకే రోజున మండల కేంద్రంలోని చిన్న వేపమాను వీధి, పెద్ద గరిడీ సమీపంలో ఐదు నుంచి పది సంవత్సరాల లోపు ఉన్న ముగ్గురు విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో ముగ్గురి చిన్నారులపై దాడి చేసి, అక్కడి నుంచి అదే రోడ్డు సమీపంలో మరో ముగ్గురి పెద్దవారిపై కూడా దాడి చేసింది. మండల కేంద్రంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఈ వీధి కుక్కల వలన పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా పంచాయతీ వారు స్పందించి ఈ వీధి కుక్కలను పట్టి ఊరికి దూరంగా వదిలిపెట్టాలని పలు కాలనీల ప్రజలు కోరుతున్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జూన్ 17 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో బోనాల శ్రీనివాసులు, భార్య సునీత, కూతురు వేదవతి, కొడుకులు రాఘవేంద్ర ,జయకృష్ణ వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వీరి కుటుంబంలోని ముగ్గురు పిల్లలు చదువులు పూర్తి చేసుకున్నారు. వారు మంచి ఉద్యోగాలతో స్థిరపడాలని ఆశ్రమంలోని పెద్దల ఆశీస్సులు అందుకున్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## తాడిపత్రి పట్టణం లోని శ్రీరాముల పేట నందు గల నేషనల్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



తాడిపత్రి, జూన్ 17 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం లోని శ్రీరాముల పేట నందు గల నేషనల్ స్కూల్ లో నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం, మరియు యోగా యొక్క ప్రాముఖ్యత లో భాగంగా శారీరక, మానసిక, ఆరోగ్య అంశాలలో భాగంగా, యోగా శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియజేస్తూ శారీరక బరువు, ఒత్తిడి మానసిక ఆరోగ్యాలను, క్రమశిక్షణలను, భక్తి భావాలను తెలియజేసిన పాఠశాల వ్యవస్థాపకులు అయిన కే సుబ్బరాయుడు సార్, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం సంజీవ్ కుమార్, సహ ఉపాధ్యాయులు లక్ష్మణ్, జిలాన్, రాము, నరసింహ, జగదీష్ రాఘవేంద్రలు పాల్గొనడం జరిగింది

## తల్లికి వందనం గ్రీవెన్స్ ను చెక్ చేస్తున్న కౌన్సిలర్ విజయ్ కుమార్



తాడిపత్రి, జూన్ 17 (అనంత ప్రభ)
పట్టణం లోని నందలపాడు -1 సచివాలయ పరిధి లోని పిల్లలకు తల్లికి వందనం పథకానికి అర్హులు దాదాపుగా 340 మంది కి 13,000 చొప్పున అలాగే 52 మంది పిల్లలు ఇన్ ఎలిజిబుల్ గా ఉన్నారు.. ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మెన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రీవెన్స్ లో కూర్చొని ఇన్ ఎలిజిబుల్ వారి అప్లికేషన్స్ చెక్ చేయడం జరిగినది. అర్హులైన పిల్లలందరికి తల్లికి వందనం అందాలని ఎమ్మెల్యే,చైర్మన్ ఆదేశం

## నూతన ప్రిన్సిపాల్ కు సన్మానం.



ఉరవకొండ, జూన్ 17 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ఎం, కృష్ణమూర్తి బాధ్యత చేపట్టిన సందర్భంగా జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. శాలువా కప్పి, పూలమాలవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు విశ్రాంతి ఉద్యోగి, తమన్న, అధ్యక్షులు లేపాక్షి, ఉపాధ్యక్షులు సోమశేఖర్, ఈసీ నెంబర్లు మోహన్ ,మహేష్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. యూకేడి ఫోటో రైట్ అప్. నూతన ప్రిన్సిపాల్ ను సన్మానిస్తున్న జై భీమ్ యువజన సంఘం.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించిన ఏవో శుభకర్



కూడేరు, జూన్ 17 (అనంత ప్రభ)
కూడేరు మండలం గోటుకూరు మరియు బ్రాహ్మణపల్లి గ్రామలలో మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారి శుభకర్ వారి సిబ్బంది, రైతులతో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పథకమునకు సంబంధించి రైతులు అందరూ కూడా బయోమెట్రిక్ అతంటికేషన్ వేయవలసిన అవసరం లేదు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి బయోమెట్రిక్ పెండింగ్ లిస్టులో ఉన్న రైతులు మాత్రమే బయోమెట్రిక్ అటెంటికేషన్ వేయవలెనని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలియజేశారు. అదేవిధంగా పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతు సూర్యనారాయణ పొలమును పరిశీలించి వే-రుశెనగ ఊడలు దిగే సమయంలో ఎకరాకు నాలుగు బస్తాల జిప్సం వేసుకోవాలని సూచించడం జరిగినది అదేవిధంగా రైతులకు కావలసిన వేరుశనగ కాయలు ఎరువులు రైతు సేవ కేంద్రం నందు కలవని, త్వరలో రాయితీ కందులు కూడా కూడేరు మండలం నకు వస్తా-యని ఏవో రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శుభకర్ , గోటుకూరు రైతు సేవ కేంద్రం సిబ్బంది. మరియు రైతులు జయరామ్ నాయుడు, బాబు, షణ్ముఖ ఆంజనే-యులు, మోహనయ్య , తదితరులు పాల్గొన్నారు.

## వై.ప్రణయ్ రెడ్డి, రోహిత రెడ్డి ల వివాహ ఆహ్వానం

- ఆగస్టు 14 న వై.ప్రణయ్ రెడ్డి, రోహిత రెడ్డి ల పెళ్లి
- వైభవంగా అనంతలో నిర్వహించిననన్న పెళ్లి వేడుక
- మాజీ సీఎం వైయస్ జగన్ ను ఆహ్వానించిన వై. విశ్వేశ్వర రెడ్డి
- తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కూడేరు జూన్ 17 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి తనయుడు వైసిపి రాష్ట్ర జోనల్ ఇంచార్జ్ ఉరవకొండ యువనేత వై.ప్రణయ్ రెడ్డి, రోహితా రెడ్డిల పెళ్లి వేడుక ఆగస్టు 14న అనంతపురం లో వైభవంగా నిర్వహించనున్న ఈ పెళ్లి వేడుకకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన నివాసానికి మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి కుటుంబ సభ్యులు వెళ్లి మాజీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి వై. ప్రణయ్ రెడ్డి, రోహిత రెడ్డి ల పెళ్లి వేడుకకు హాజరు కావాల్సిందిగా మాజీ ఎమ్మెల్యే , సమన్వయకర్త వై. విశ్వేశ్వరరెడ్డి మాజీ ముఖ్యమంత్రిని , వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించారు.

## ఎన్డీఏ కూటమి నాయకులకు పాలాభిషేకం




ఉరవకొండ, జూన్ 17 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎన్డీఏ కూటిమి నాయకులకు పాలాభిషేకం చేశారు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,తల్లికి వందనం డబ్బులు విద్యార్థుల తల్లి అకౌంట్లో జమ కావడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు కుటుంబంలో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా అందరికీ మన విద్యా శాఖ మంత్రి, నారా లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగాతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు,రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,చిత్ర పటాలుకు పాలాభిషేకం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్, వార్డ్ మెంబర్ పార్టీల నిరంజన్ గౌడ్, సచివాలయం వార్డ్ మెంబర్ మీనుగారామాంజనేయులు, మోపిడి గోవిందు, వరప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ గోపాల్, కండక్టర్ తిమ్మప్ప, రాయంపల్లి ప్రభాకర్, వాసుదేవుడు, పల్లె హరినాథ్ శంకర్ సుదర్శన్, వడ్డే లాలుస్వామి, ఈడిగ విశ్వనాథ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవ్ ఆర్డిటి పాదయాత్రకు వెల్లువెత్తిన సంఘీభావం

- మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డిటి ప్రజాపరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి
- సహాయం చేయకపోయినా పరవాలేదు,సహాయం చేసే వారికి తోడ్పాటును అందించాలని ప్రభుత్వాన్ని కోరిన ఎంపీపీ
- రువు జిల్లాను-కళాత్మకంగా,పేద ప్రజలను ఆర్థికంగా తీర్చిదిద్దుతున్న ఆర్డిటి సంస్థను కాపాడుకోవడం మనందరి బాధ్యతన్న ఎంపీపీ
- బుధవారం ప్రజా పరిరక్షణ పాదయాత్ర ఈస్ట్ కోడిపల్లి నుండి బోరంపల్లి వరకు కొనసాగడం జరిగింది
- పాదయాత్ర కొనసాగుతున్న ఆద్యాంతం వివిధ గ్రామాలలోని ప్రజలు హారతులు ఇస్తూ,ఉత్సాహంగా పాల్గొంటు, బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.



ఉరవకొండ,జూన్ 17 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా అంటే మొదటిగా గుర్తుకు వచ్చే అంశాలలో ఆర్డిటి సంస్థ ఒకటి.ఈ సంస్థ పేద,బడుగు,బలహీన వర్గాలకు బాసటగా నిలిచి,వారికి ఆర్థికచేయూత ఇవ్వడంతో పాటు,ఆరోగ్య సేవలను కూడా ప్రజలకు ఉచితంగా అందిస్తుంది.అటువంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ నిలిపివేయడం జరిగింది.ఆర్డిటి వంటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలని,ఆర్డిటి సేవలు పేద ప్రజలకు మరల అందుబాటులో ఉండాలని కోరుతూ అనంతపురం మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైయస్సార్ సిపి ఇన్చార్జ్ తలారి రంగయ్య ప్రజాపరిరక్షణ పాదయాత్ర పక్షం రోజుల నుండి కొనసాగిస్తున్నారు.అందులో భాగంగా ఈస్ట్ కోడిపల్లి నుండి ముదగల్లు మధ్యలో జరిగిన పాదయాత్రలో పాల్గొని,సంఘీభావం తెలిపిన విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి,విడపనకల్ వైసీపీ సీనియర్ నాయకుడు కరణం భీమిరెడ్డి,జిల్లా ఎస్సీ సెల్,బీసీ సెల్ వైసీపీ నాయకులు సుంకన్న,గిరిబాబు,వైసిపి యూత్ విభాగం నాయకులు సత్తి,చంద్రబాబు తదితరులు ఉన్నారు

## 10లక్షల 85వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అనంతపురం, జూన్ 17 (అనంత ప్రభ)
రాప్తాడు మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో 10మంది లబ్దిదారులకు 10లక్షల 85వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేదవాళ్లు అనారోగ్యానికి గురైతే... ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలుస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 2.50కోట్లకు పైగా ఇలాంటి సాయం అందిందన్నారు...

## కలగళ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



కూడేరు, జూన్ 17 (అనంతప్రభ)
కూడేరు మండల పరిధిలోని కలగళ్ల గ్రామం ప్రాథమిక పాఠశాల యందు 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు, బ్యాగులను పాఠశాల చైర్మన్,తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేయడం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అలాగే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల స్వశక్తి రైతు సంఘం ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ ద్వారా వేరుశనగ కాయలు



కూడేరు, జూన్ 17 (అనంత ప్రభ)
కూడేరు మండలంలో కుడేరు మండల స్వశక్తి రైతు సంగం ఆధ్వర్యంలో 11 గ్రామాలలోని రైతు సంఘము సభ్యయులకి విశిష్ట1694 రకాని ఇవ్వడానికి బై బాక్ అగ్రిమెంట్ ద్వార విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేయడానికి స్వశక్తి సంగం వారు వేరుశనగ కాయలు గోడౌన్ కి తెపించడం జరిగింది. రైతు సంగం సీఈఓ నిర్మల రెడ్డి రైతులకు వేరుశనగ కాయలను నాణ్యతను పరిశీలించి పంపిణీ చేయడానికి సిద్ధంగా గౌడౌన్ దగ్గరికి 11 గ్రామాల రైతుల సభ్యులని పిలిపించడం జరిగింది.ఈకార్యక్రమంలో మండల టీడీపి నాయకులు జయప్రకాష్ గౌడ్.మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు కురుకుంట ప్రసాద్ , పి.నరేష్.బాట వెంకటేష్. బొమ్మయ్య.కొర్రకోడు రామాంజనేయులు.ఎద్దుల సుధాకర్.గొల్ల వెంకటేష్ తదితరులు తెదేప నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కి పెళ్లికి రావాలని పెళ్లి పత్రిక అందజేత



ఉరవకొండ టౌన్, జూన్ 17 ( అనంతప్రభ:)
ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైసీపీ నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే, విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడు వై. ప్రణయ్ రెడ్డి పెళ్లికి రావాలని మంగళవారం పెళ్లి పత్రిక అందజేశారు. ఆగస్టు 14వ తేదీన అనంతపురం పట్టణంలో జరిగే వివాహానికి తప్పక హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దిరెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వేరుశనక్కాయలు



ఉరవకొండ, జూన్ 17 (అనంత ప్రభ)
రైతులకు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందించే వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమం వజ్రకరూరు రైతు సేవా కేంద్రం నందు నిర్వహించారు,ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి మోనాలిసా హాజరై రైతులకు వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ మధుకర్,పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్,టిడిపి నాయకులు దస్తగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగ పై అవగాహన



ఉరవకొండ, జూన్ 17 (అనంత ప్రభ)
యోగా కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ మండలం రేణుమాకులపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ సాకే భాస్కర్ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ బృందం వారి ఆధ్వర్యంలో కామన్ యోగ ప్రోటోకాల్ ను విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ యోగ గురువు నాగమల్లి ఓబులేషన్ సాధన చేయించి యోగ వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశారు. ప్రతిరోజు ఇంటికి వెళ్ళిన తర్వాత యోగా చేసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు. ఉదయము సాయంత్రము ఇంటి దగ్గరే యోగా చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

